2024 Happy New Year నూతన సంవత్సర శుభాకాంక్షలు 2024 Happy New Year

క్లుప్తంగా

ఎంపీ టికెట్ 'కొమ్మూరి'కి ఇవ్వాలి

జనగామ రూరల్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల సిద్దారెడ్డి ఆదివారం ప్రకటనలో కోరారు. పేదల పక్షపాతిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన స్థానికుడికి టికెట్ ఇస్తే జనగామ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీ పక్షాన ఏకాభిప్రాయంతో తీర్మానం చేసి ఏఐసీసీ, పీసీసీకి లేఖను పంపిస్తామని తెలిపారు.

అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక


కరుణాకర్, అధ్యక్షుడు

జనగామ రూరల్: మండలంలోని వెంకిర్యాల గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఇరుగు కరుణాకర్, గౌరవ అధ్యక్షుడిగా తోకల కిషన్, కార్యదర్శిగా గొల్లపల్లి సంపత్, కోశాధికారి టేకుటపల్లి అంజయ్య తదితరులు ఎన్నికయ్యారు.

ఎన్నిక



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని చంద్రుతండాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా భూక్య రాజు, ఉపాధ్యక్షుడిగా భూక్య రమేశ్, సభ్యులుగా శంకర్, రామ్‌సింగ్, నాగరాజు, లచ్చిరాం, శ్రీను, కోటి, బాలు, నయన్, ఇంద్రారెడ్డి, మక్కరాజు, లింగారెడ్డి, రాంరెడ్డి ఎన్నికయ్యారు. సర్పంచ్ భూక్య రాజు, ఎంపీటీసీ మాలోత్ లలిత శ్రీనివాస్, మంతెన ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

నియామకం


సోమేశ్వర్

పాలకుర్తి: వీరశైవ లింగాయత్ బలిజ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వల్మిడికి చెందిన కడపల్లి సోమేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్ నియామక పత్రాన్ని సోమేశ్వర్‌కు ఆదివారం అందజేశారు.

పరామర్శ



బచ్చన్నపేట: కట్కూర్ గ్రామానికి చెందిన మూసిని శ్రీనివాస్ గత వారంరోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడ్డాడు. కాగా, పలువురు నాయకులు ఆదివారం ఆయనను పరామర్శించారు. గాయపడ్డ శ్రీనివాస్ ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నీలిమా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. బావండ్ల కృష్ణంరాజు, చిలువేరు భిక్షపతిత, గంగిషెట్టి శ్రీనివాస్, పోలోజు రాంబ్రహ్మం, మూసిని వేణుగోపాల్ ఉన్నారు.

ఫ్రీజర్ అందజేత



కొడకండ్ల: కొడకండ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లయన్ వెంకటేశ్వర్‌రావు సహకారంతో మండలానికి బాడీ ఫ్రీజర్‌ను ఆదివారం అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పేరం రాము, కార్యదర్శి ప్రభాకర్, సర్పంచ్ మధుసూదన్, ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు కోటేశ్వర్, జ్ఞానేశ్వరచారి, రమేశ్, ప్రసన్నకుమార్, సోమన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

తొర్రూరు రూరల్: ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని పీఎస్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని నాంచారీ మడూరు జయంతి కాలనీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రఘునందన్‌రావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు

జనగామ పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీంతో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కేక్‌లను కట్ చేసి కేరింతలు కొట్టారు. ఇంటి ముంగిళ్లలో మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వేశారు. పోలీసులు వాహనాలను ఆపి డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. – సాక్షి నెట్‌వర్క్


కేరింతలు కొడుతున్న యవతులు


కేక్‌లు కొనుగోలు చేస్తూ..


భవానీనగర్‌లో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు


డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు

మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

పాలకుర్తి: సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని బీసీ బహుజన సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో కల్లూరి భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశ పెట్టి 34 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, దీనికి అన్ని పక్షాలు ఆమోదం తెలిపాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు టికెట్ కేటాయించాలన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి ఉన్నత విద్యావంతురాలు, గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసిన అనుభవం ఉన్న కూరాకుల భారతికి ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగారపు దొడ్డి, దొడ్డిపాటి శేఖర్, బర్క రాంమోహన్, పైడిపాల వెంకటేశ్వర్లు, తాటి పాముల భద్రాచారి ఉన్నారు.

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నాయకులు

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేశ్ అన్నారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. శివరాజ్, శ్రీనివాస్, చంద్రం, చందు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు బానిస కావొద్దు


మాట్లాడుతున్న ఎస్సై సతీష్

బచ్చన్నపేట: యువత సన్మార్గంలో పయనించాలని, చెడు వ్యసనాలకు బానిస కావొద్దని ఎస్సై కంకల సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. క్రీడలతో జీవనోపాధి లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు జమాలొద్దీన్, అనిల్, యాదగిరి, శ్రీనివాస్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జోనల్ వ్యవస్థను మార్చాలి'

జఫర్‌గఢ్: జోనల్ వ్యవస్థను ప్రభుత్వం వెంటనే మార్చాలని మహాజన ప్రజాపోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి రవికుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జఫర్‌గఢ్ మండలాన్ని యాదాద్రి జోన్‌లో చేర్చడంతో విద్య, ఉద్యోగంలో ఈ ప్రాంత విద్యార్థులు, యువతకు నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తక్షణమే జఫర్‌గఢ్ మండలాన్ని భద్రాద్రి జోన్‌లో చేర్చాలని కోరారు. లేకుంటే విద్యార్థులు మరింతగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో అయోధ్య అక్షింతల శోభాయాత్ర


బచ్చన్నపేట: అయోధ్య అక్షింతల శోభాయాత్రలో భక్తులు, మహిళలు


పాలకుర్తిలో శోభాయాత్రలో నిర్వాహకులు, భక్తులు

బచ్చన్నపేట: అయోధ్య రామమందిరం నుంచి గ్రామాలకు తీసుకొచ్చిన పసుపు, కుంకుమ అక్షింతలతో మండల కేంద్రంలో ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ జిల్లా ప్రతినిధులు దొంతుల శేఖర్, మంచాల రవీందర్ మాట్లాడుతూ అయోధ్యలో నిర్మిస్తున్న నూతన రామ మందిరానికి గ్రామాల నుంచి పలువురు దాతలు చందాలను పంపించారని తెలిపారు. అయోధ్య నుంచి పసుపు, కుంకుమ, అక్షింతలను జిల్లాకు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామానికి తీసుకువచ్చామన్నారు. ప్రధాన చౌరస్తాలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి చెన్నకేశవాలయానికి తీసుకెళ్లామని చెప్పారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హరేరామ హరే కృష్ణ నామ నగర సంకీర్తనతో గ్రామంలో వాడవాడలా తిప్పామన్నారు. గ్రామ మహిళలు మంగళహారతులు, బిందెలలో నీళ్లు పోసి కొబ్బరి కాయలను కొట్టారని చెప్పారు. అక్షింతలను మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేశామని, గ్రామాల్లో ఈనెల 1వ తేదీ నుంచి 15వరకు ట్రస్ట్ సభ్యులు ఇంటింటికి పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొత్తపల్లి రాజయ్య, పెండెం నాగేష్, కొల్ల నర్సిరెడ్డి, సద్ది సోమిరెడ్డి, పురాణం రాంబాబు, దొంతుల చెంద్రమౌళి, కొండి వెంకట్‌రెడ్డి, బోడకుంటి మల్లయ్య, రాజేశ్వర్, బేజాడి సిద్దులు, పులిగిళ్ల సుకేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్రను పాలకుర్తిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళం

చిల్పూరు: రామజన్మభూమి అక్షితల శోభాయాత్ర ఖర్చుకు నష్కల్ గ్రామానికి చెందిన పలువురు విరాళాలు అందజేశారని గంటె ఉపేందర్ యాదవ్ తెలిపారు. గ్రామానికి చెందిన సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్, మోడెం భిక్షపతి, శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో వాహనాల్లో తిరుగుతూ గ్రామంలో శోభాయాత్ర విజయవంతానికి కృషిచేశారని అన్నారు. మాజీ ఎంపీటీసీ మోడెం స్వామి రూ.5వేలు, గుంజ రఘుపతి రూ.4,954, కాదుగాయ రమేష్ రూ. 3,500తోపాటు తదితర భక్తులు విరాళాలు అందజేశారని చెప్పారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఈఓ, ఉపాధ్యాయులు

జనగామ రూరల్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపాస్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని విద్యాశాఖ అధికారి కె.రాము ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపాస్ జిల్లా అధ్యక్షుడు మంద రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు జాతీయభావం పెంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా తిరుపతి రెడ్డి, వేణు గోపాల్, పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు న్యాయం చేయాలి

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో తెలంగాణ ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకుడు గుగ్గిళ్ల ఎల్లన్న కోరారు. ఆదివారం ఆయన పాలకుర్తిలో విలేకరులతో మాట్లాడారు. 2001 సంవత్సరం నుంచి తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని అన్నారు. ప్రభుత్వం కేవలం 550 మంది కళాకారులను మాత్రమే గుర్తించిందని, మిగతా కళాకారులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 1,500 మంది కళాకారులను గుర్తించి ఆదుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ప్రజాపాలన ద్వారా న్యాయం చేయాలని ఆయన కోరారు. మాచర్ల రమేష్, డప్పు సోమయ్య, చీటూరి చంద్రయ్య, డప్పు సునీల్, నక్క లింగన్న, యాకన్న పాల్గొన్నారు.

శ్రమజీవులకు ఉపశమనం

దేవరుప్పుల: ఊరూరా కొత్త సంవత్సర వేడుకల కోసం పురుషప్రపంచం ఉరకలేస్తున్న తరుణంలో పొద్దంతా శ్రమించిన మహిళలు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు రాజ్యాంగకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి ఉపశమనం పొందుతున్న తీరు ప్రత్యేకతను సంతరించుకుంది. కొడకండ్ల మండలం పలు గ్రామాలకు చెందిన మహిళా కూలీలు నాట్లు వేసేందుకు వచ్చి నిత్యం ఆటోలో వెళ్లేందుకు నిరీక్షిస్తున్నారు.


స్వగ్రామానికి వెళ్లేందుకు నిరీక్షిస్తున్న మహిళలు

బేడ బుడిగ జంగాల కాలనీ ప్రారంభం


కాలనీ ప్రారంభోత్సవంలో నాయకులు

పాలకుర్తి: మండల కేంద్రంలోని రిజర్వాయర్ సమీపంలో నూతనంగా నిర్మించిన బేడ బుడిగ జంగాల కాలనీని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, వార్డు సభ్యుడు గాదెపాక ఎల్లయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, మామిండ్ల యాకయ్య, దండయ్య, వెంకన్న, నాగరాజు, జీడి నిరంజన్, నూనె సోమన్న పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళాజాతా


మాట్లాడుతున్న ఎస్సై మహేందర్

జఫర్‌గఢ్: పోలీస్ జాగృతి కళాబృందం వరంగల్ వారి ఆధ్వర్యంలో తమ్మడపల్లి (జి)లో కళాజాతా కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలు, నేరాల నియంత్రణ తదితర అంశాలపై పోలీస్ కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలకు వివరించారు. పోలీస్ కళాబృందంతో పాటు పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన నాయకులు


ఐలయ్యను సత్కరిస్తున్న కురుమ సంఘం నాయకులు

జనగామ రూరల్: ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదివారం జిల్లా కురుమ సంఘం నాయకులు మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదిర్శి జాయ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆలేటి సిద్దిరాములు, నోముల సోమయ్య, మంగ సత్యం, బోరెల్లి సిద్దులు తదితరులు ఉన్నారు.